# CENTRAL BOARD OF SECONDARY EDUCATION

## CLASS XII – (2018-19)

## TELANGANA TELUGU (CODE-189)

## SAMPLE PAPER

సమయం: 3 గంటలు　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　మార్కులు: 100

విభాగం – ఎ, Section–A (23Marks)

I. ఈ క్రింది వానిలో రెండింటికి గణవిభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి 2 x $2\frac{1}{2}$ =5M

1. అజినాషాడధరుండు ప్రౌఢతర భాషాతి ప్రగల్భుండు నీ.
2. అతడానాత పరంపరా పరిమళ వ్యాపారలీలన్ జనా
3. నీతికి బాహ్యులైన, ధరణీవర! మెత్తురె వారి నుత్తముల్?
4. నీ గిజిగాని నామకము నీ తెలివింబ్రకటించు గూడు నీ

II. ఈ క్రింది వానిలో రెండింటికి అలంకారం గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి　　2 x 5 = 10M

1. దేవాలయ గోపురాలు చుక్కలు తాకుతున్నవి.
2. సంసార సాగరాన్ని ఈదడం చాలా కష్టం.
3. రాజు కువలయానంద కరుడు.
4. గొప్పవారితో కలిసి ఉండడంవల్ల అల్పులకు కూడా గౌరవం లభిస్తుంది. పూలతో పాటు దారం కూడా తలకెక్కుతుంది కదా!

III. ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని చదివి తెలుగులోనికి అనువదించండి　　1 x 8 =8M

The job of a woman today is to restore emotional security in this insecure world. She helps in keeping the family, society and life together. She has developed the art of human relationships and has made a notable contribution in the development of human behavior. She must help in the development of new moral standards of the modern times with the march of time, the role of wife and mother has become more exciting. She is no longer a mere housewife. She is an economist, nutrition expert, sociologist and educator. Her greatest honour lies in just being woman. Woman may work at home or at a job, they must bear in mind that their merit lies in developing warm and charitable human relationships.

విభాగం–బి, Section–B (10 Marks)

IV. క్రింది గద్యాంశాన్ని చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి　　5 x 2 = 10M

"ధనమేమూలము జగతికి, ధనమే మూలంబు సకల ధర్మంబులకున్" అని వేమన నుడివినట్లు ఈ లోకంలో ధనమున్నవాడే సకల ధర్మాలాచరించేవాడన్నమాట.అతడే బలవంతుడు. మాన మర్యాదలు గౌరవ ఆదారాలు ఆ "ధనికుని" తరువాతే ఎవరైనా! మహాకవులు, గాయకులు, విద్యావంతులు, ప్రజ్ఞాశీలురు, ధీరులు, వీరులు, ఒకరేమిటి అంతా గలగల కాసుల బానిసలే! కాబట్టి ధనవంతుడే సర్వశ్రేష్టుడు. పౌరుషం, మేధా సంపత్తి, బంధుమిత్రులు, సేవకాజనం సకల

సౌభాగ్యాలు ధనవంతునికేగదా! ధన సంపాదనలో, దాని రక్షణలో కూడా దుఃఖం ఉంది. దాని వినాశన విషయంలో ఇంకొక దుఃఖమూ దాగిఉంది. స్థాయికి మించిన ధన సంపాదన ప్రమాదకరం. ప్రేమతో కూడిన దానం, గర్వంలేని జ్ఞానం, క్షమతో కూడిన శౌర్యం, త్యాగయుక్తమైన ధనం లోకంలో దుర్లభం గదా! ధనం లేనప్పుడు నిరంతర దుఃఖం, ఆవేదన కలుగుతుంది. క్రమంగా బుద్ధిమందగించి సర్వశక్తులూ వేసవి కాలంలోని జలాశయాలవలే క్షీణించి, ఆపదలకు దారి తీస్తాయి. దారిద్ర్యం అనేది వ్యక్తి స్వాతంత్ర్యాన్ని హరించి, స్వేచ్ఛా రహితుణ్ణి చేస్తుంది. ఆ దుఃఖం యావజ్జీవ వేదనాకరం. ధనం ఉన్నంతవరకు వదలక వెంటతగిలే బంధుమిత్రులుగాని, సేవకా జనంగాని, పేరుప్రతిష్టలుగాని, ఇతర పరివారంగాని, "ధనం" నశించిన మరుక్షణం అంతర్ధానమై పోవడం మహా విచిత్రమైన విషయం.

ప్రశ్నలు:-

1. లోకంలో దుర్లభమైనవి ఏవి?
2. ధనవంతుడు సర్వశ్రేష్ఠుడెలా అవుతాడు?
3. మహా విచిత్రమైన విషయం ఏమిటి?
4. దారిద్ర్యం ఎటువంటిది?
5. ధనమును గూర్చి వేమన ఏమన్నాడు?

## విభాగం – సి, **Section–C (10 Marks)**

V. ఈ క్రింది వానిలో ఏదైనా ఒక విషయాన్ని గురించి రెండువందల పదాల్లో వ్యాసం రాయండి 1 x 10 = 10M

1. మానవ సంబంధాలు
2. సంపూర్ణ అక్షరాస్యతా సాధనకు మార్గాలు.
3. నదీజలాల సమస్య.

## విభాగం – డి, **Section–D (57 Marks)**

VI. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని నాలుగింటికి ఏకవాక్య/పదరూపంలో సమాధానం రాయండి 4 x 1 = 4M

1. భాష ఏ సంస్కృతికి వచో రూపం?
2. " గుండీ" అనే పదం ఎలా వచ్చింది?
3. చరిత్ర అంటే ఏమిటి?
4. భారతీయ భాషల శబ్దజాలం ఎక్కడనుండి పుట్టుకొచ్చింది?
5. నలిమెల భాస్కర్ జన్మస్థలం ఏది?
6. లక్నో రెసిడెన్సీపై దాడికి పాల్పడినది ఎవరు?

VII. ఈ క్రింది ప్రశ్నల్లో ఏవేని రెండింటికి నూటఇరవైపదాలలో సమాధానాలు రాయండి. 2 x 5 = 10M

1. మీ పాఠ్యాభాగం ఆధారంగా డా" సి. నారాయణరెడ్డి కవితా వైశిష్ట్యాన్ని తెలపండి?
2. సి.నా.రె కవిత్వంలోని మానవతా భావాలను వివరించండి?

3. భాష – చరిత్ర – సంస్కృతికి ఉన్న సంబంధాన్ని వివరించండి?

4. సంస్కృతి అనగానేమో విపులంగా వ్రాయండి?

VIII. క్రింది వానిలో ఒకపద్యాన్ని పరిచయం చేసి అన్వయక్రమంలో ప్రతిపదానికి అర్థంవ్రాసి తాత్పర్యాన్ని పేర్కొనండి

1 x 8 = 8M

1. అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వరయేని? నార్యులే
   మదిఁదలఁపఁగ వారలు సమంచిత ధర్మము వల్కరేని? న
   ట్టిదియును ధర్మవే తగ ఘటించిన నిక్కము లేదయేనిఁ? దాఁ
   బదిలపు నిక్కమేయొక నెపంబిడు చొప్పగునేని భూవరా!

2. నీతి పథంబునన్ బ్రదుక నేర్చుట యుత్తమభంగి, శౌర్య సం
   జాతులై కరం బలరు సంపద లొందుట మధ్యవృత్తి; య
   స్పీతములైన భారవహజీవనముల్ దలఁపం గనిష్ఠముల్;
   నీతికి బాహ్యులైన, ధనణీవర! మెత్తురె వారి నుత్తముల్?

IX. క్రింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాల్ని రాయండి 1 x 3 = 3M

1. ధర్మసుతుచందమును విదితంబు నీకు.

2. నీ కొడుకు నుల్లము నున్నటులాడఁగూడునే.

X. క్రింది వానిలో ఒకదానికి నూటయాభైపదాలలో సమాధానం రాయండి 1 x 8 = 8M

1. విదురుడు ధృతరాష్ట్రునికి చెప్పిన నీతులు ఏవి?

2. బెజ్జమహాదేవి పరమశివుని కుమారినిగా భావించి సేవించిన విధానాన్ని తెలుపండి?

3. విదురుడు ధృతరాష్ట్రునికి చేసిన హితోపదేశాన్ని, కర్తవ్యోపదేశాన్ని వివరించండి?

XI. క్రింది వానిలో ఒకదానికి నూటయాభైపదాలలో సమాధానం రాయండి 1 x 8 = 8M

1. చంద్రం పాత్రను వివరించండి?

2. రామయ్య వ్యక్తిత్వాన్ని వివరించండి?

XII. క్రింది ప్రశ్నలలో ఒకదానికి నూటయాభై పదాలలో సమాధానం రాయండి 1 x 8 = 8M

1. తెనాలి రామకృష్ణకవి కవితా వైభవాన్ని గురించి తెలపండి?

2. శ్రీ శ్రీ కవితా ప్రతిభను తెలపండి?

XIII. క్రింది వానిలో ఏవేని రెండింటికి నూరుపదాలలో సమాధానాలు రాయండి 2 x 4 = 8M

1. నాటక లక్షణాలను, విశిష్ఠతను తెలపండి?

2. భక్తి శతకాలలో ఒక దానిని గురించి ఉదాహరణ పూర్వకముగా వివరించండి?

3. నవల స్వరూప స్వభావాల్నితెలిపి వికాస దశను విశ్లేషించండి?

4. ఏదైనా ఒక నీతి శతకాన్ని గురించి ఉదాహరణలతో రాయండి?